రంగుల హోలీ.. ఆనందాల కేళి

● రంగులు జల్లుకొని ఆటలాడిన యువత ● వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన హోలీ వేడుకల్లో కేరింతలు కొడుతున్న యువతీయువకులు

అంబర్‌పేట, మార్చి 25 : హోలీ వేడుకలను సోమవారం ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట డివిజన్లలో రంగులు చల్లుకొని ఆనందం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ దంపతులు, బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి, గోల్నాక మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ, బీఆర్ఎస్ మహిళా నాయకులు వేడుకల్లో పాల్గొన్నారు.

● ముషీరాబాద్ : నియోజకవర్గంలోని పలు బస్తీలు, కాలనీల్లో ప్రజలు హోలీ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. యువకులు బైక్‌లపై షికారు చేస్తూ రంగులు చల్లుకున్నారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొన్నారు. రాంనగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు నాగేశ్‌ముదిరాజ్ పాల్గొని చిన్నారులతో కలిసి సందడి చేశారు.

● కవాడిగూడ : కవాడిగూడ, భోలక్‌పూర్ డివిజన్లలో హోలీ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. కాలనీల్లో యువతీయువకులు, చిన్నారులు, మహిళలు, వివిధ పార్టీల నాయకులు ఒకరినొకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెల్ల మహేందర్, బీఆర్ఎస్ యువజన విభాగం భోలక్‌పూర్ అధ్యక్షుడు కేఎం సాయికిరణ్ పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

● కాచిగూడ : కాచిగూడ, గోల్నాక ప్రాంతాల్లో చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ హోలీ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేశ్ యాదవ్, గోల్నాక మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ వెంకటేశ్, రమాదేవి, చందనశర్మ, పి.రమాదేవి, లలిత, అన్నపూర్ణ, ఝాన్సీ, మహిళలు పాల్గొన్నారు.

● అబిడ్స్ : హోలీ వేడుకలతో ప్రజల్లో సోదరభావం పెరుగుతుందని తెలంగాణ ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ పేర్కొన్నారు. బోయిగూడ కమాన్‌లోని తన నివాసంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. హైదరాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, దళితరత్న మాణిక్‌రావు, ఆయన కుమారులు యోగేశ్, నీలేశ్ చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి నివాసానికి వెళ్లి రంగులు పూశారు.

● చిక్కడపల్లి : గాంధీనగర్ డివిజన్‌లో హోలీ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయ్ అతిథి అపార్ట్‌మెంట్‌లో గుర్రం శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గుర్రం చంద్రకళ, బాలు మిశ్రా, భాస్కర్‌రెడ్డి, కంది శ్రీనివాస్, నాగభూషణం పాల్గొన్నారు.

● పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని చిక్కడపల్లి సీఐ సీతయ్య అన్నారు. హోలీ సంబురాలు పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సీతయ్య పర్యవేక్షణలో బందోబస్తు చేపట్టారు. సీఐ సీతయ్య చిన్నారులకు రంగులు పూశారు

హోలీ సంబురాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేశ్, మహిళలు

తన నివాసంలో హోలీ వేడుకలలో పాల్గొన్న తెలంగాణ ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

అంబర్‌పేట పటేల్‌నగర్‌లో హోలీ ఆడుతున్న చిన్నారులు

గోల్కొండలో హోలీ పండుగను జరుపుకుంటున్న సాయిబాబాచారి, శ్రీకాంత్‌చారి తదితరులు – మెహిదీపట్నం

వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు నాగేశ్‌ముదిరాజ్

అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో హోలీ సంబురాల్లో పాల్గొన్న కాలనీవాసులు

కవితను ఎదుర్కొనలేకనే..

బీఆర్ఎస్ నాయకుడు పట్లూరి సతీశ్

కాచిగూడ, మార్చి 25: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎదుర్కొనలేకనే బీజేపీ చిల్లర రాజకీయలు చేస్తున్నదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్లూరి సతీశ్ ఆరోపించారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణపై ప్రధాని మోదీ సవతి ప్రేమను చూపిస్తున్నారన్నారు. బతుకమ్మను ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లిన ఘనత ఎమ్మెల్సీ కవితకే దక్కిందని, లిక్కర్ పేరుతో ఉద్దేశపూర్వకంగా అరెస్ట్ చేయడం బీజేపీ చేతగాని తనానికి నిదర్శనమన్నారు. మోదీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

మత్తు పానీయాలు అనుమతించేది లేదు..

సుల్తాన్‌బజార్, మార్చి 25 : సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో మత్తు పానీయాలను అనుమతించేది లేదని సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజ్యలక్ష్మి అన్నారు. పూర్తిస్థాయిలో తనిఖీ నిర్వహించిన అనంతరమే సహాయకులను అనుమతించాలని సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఆచారాల పేరిట ప్రసవానంతరం వారి బంధువులు, రోగి సహాయకులు కల్లు ప్యాకెట్లను తీసుకు వస్తున్నారు. శనివారం,ఆదివారం నిర్వహించిన తనిఖీల్లో రోగి సహాయకురాలి వద్ద కల్లు ప్యాకెట్, మద్యం సీసాలు లభ్యమయ్యాయి.

ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. తనిఖీలు చేపట్టడంతో మత్తు పదార్థాలు, వస్తువులను తీసుకువచ్చే వారిసంఖ్య తగ్గుముఖం పడుతుందన్నారు. ఇకమీదట వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఉత్తర భారతీయుల సంబురాలు..

అబిడ్స్, మార్చి 25 : నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన హోలీ వేడుకల్లో వేలాది మంది యువత పాల్గొన్నారు. యువతీ, యువకులు రంగులు చల్లుకుని సంబురాల్లో పాల్గొన్నారు.

బేగంబజార్‌లో ఉత్తర భారతీయులు హోలీ వేడుకలను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు.

మల్లికార్జుననగర్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న స్థానికులు – అంబర్‌పేట

హోలీ వేడుకల్లో పాల్గొన్న పలువురు సంఘ సేవకులు – చాంద్రాయణగుట్ట

హోలీ వేడుకల్లో పాల్గొన్న బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు కేఎం సాయికిరణ్ – కవాడిగూడ

క్షయ రహిత సమాజ నిర్మాణానికి కృషి

నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఏవీఎస్ శివకార్తికేయ, అనిల్ దేశాయ్, తదితరులు

అబిడ్స్, మార్చి 25 : క్షయ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని డబ్ల్యూ వర్చువల్ మాస్టర్ ఏవీఎస్ శివకార్తికేయ, ఏఆర్ఎం అనిల్ దేశాయ్, కార్యదర్శి సత్యజిత్ తుల్జాపూర్కర్, ఐఎంఏ గౌరవ కార్యదర్శి డాక్టర్ శ్రీరంగ అబ్కారీ, కోశాధికారి డాక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. గోషామహల్‌లోని బారాదరిలో లాడ్జ్ మోర్లాండ్ నం. 25 హైదరాబాద్ నిక్షయ్ మిత్ర స్కీం ద్వారా క్షయ నిర్మూలన దినంను పురస్కరించుకుని 40 మంది రోగులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ప్రభుత్వం రోగులకు ప్రతి నెలా రూ.500 పెన్షన్, మందులు ఉచితంగా ఇస్తోందన్నారు. సంస్థ ఆరు నెలల పాటు ప్రతి నెల సరుకులను అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో వీఎస్ సుధాకర్ అల్తాఫ్, కృష్ణ, దిలీప్ కులకర్ణి, దినేశ్‌దాస్, ఆదిత్య, విజయ పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

గాయకులను సన్మానించిన నిర్వాహకులు సైదారెడ్డి, రమణారెడ్డి

ముషీరాబాద్, మార్చి 25 : ఎస్ఆర్ మ్యూజికల్స్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో నిర్వహించిన సినీ సంగీత విభావరి శ్రోతలను అలరించింది. నిర్వాహకులు సైదారెడ్డి, బి.రమణారెడ్డి, టీవీఎస్ రామిరెడ్డి గాయకులను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో ఆడమ్స్ రవీంద్ర, దేవేంద్రగౌడ్, అర్జున్ కామటి, శైలజ, బాజీ, రుద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

రోగులకు మందులు అందజేస్తున్న డాక్టర్ శ్రీనివాస్‌రావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు

కాచిగూడ, మార్చి 25 : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని హ్యూమానిటీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండ శ్రీనివాస్‌రావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడలో 220మందికి బీపీ, షుగర్, ఆర్‌బీఎస్, బీఎండీ, జనరల్, 2డీ, ఈసీఓ, ఆర్థోపెటిక్ పరీక్షలు, నరాలు, నడుము, నీక్యాప్స్ సేవలు అందించారు. అనంతరం అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ హైదరాబాద్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గోల్కొండ ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం

హోలీని పురస్కరించుకుని గోల్కొండ బోనాల కులవృత్తుల సంఘం అధ్యక్షుడు బి.సాయిబాబాచారి సోమవారం గోల్కొండ పీఎస్ నూతన ఇన్‌స్పెక్టర్ పి.సైదులు, అదనపు ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్‌ను సన్మానించారు.

– మెహిదీపట్నం, మార్చి 25

బీసీ రాజ్యాధికార సమితి కోఆర్డినేటర్‌గా వెంకటరమణ

వెంకటరమణకు నియామకపత్రం అందజేస్తున్న అధ్యక్షుడు సురేశ్

చిక్కడపల్లి,మార్చి 25: బీసీ రాజ్యాధికారి సమితి తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా డాక్టర్ బీమనతుల వెంకటరమణ నియమితులయ్యారు. బాగ్‌లింగంపల్లిలోని కార్యాలయంలో సమితి జాతీయ అధ్యక్షుడు దాసు సురేశ్ ఆదివారంవెంకటరమణకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ.. బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. తనకు పదవిని ఇచ్చినందుకు అధ్యక్షుడు సురేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

హోలీ వేడుకలను అడ్డుకోవడం సరైంది కాదు..

● ఇందిరాపార్కులో వేడుకలను నిషేధించడాన్ని నిరసిస్తూ పార్కు ఆవరణలో వాకర్ల నిరసన

ఇందిరాపార్కు వద్ద జీహెచ్ఎంసీ, సిబ్బందితో వాకర్ల వాగ్వాదం

కవాడిగూడ, మార్చి 25 : ఇందిరాపార్కులో హోలీ సందర్భంగా ఇందిరాపార్కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతియేటా నిర్వహించే హోలీ వేడుకలను ఎన్నికల కోడ్ పేరుతో సోమవారం జరుగకుండా అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు.దీంతో ఇందిరాపార్కు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, పార్కు జీహెచ్ఎంసీ అధికారులు, సెక్యూరిటీ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. దాంతో ఇందిరాపార్కులో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. పార్కు డైరెక్టర్, మేనేజర్ అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని వాకర్స్ వారితో వాగ్వాదానికి దిగారు. ఎలాంటి రాజకీయ నాయకులు పాల్గొనకున్నప్పటికినీ అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది మాత్రం వేడుకలను అడ్డుకోవడంపై సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. మొదట అధికారులు అనుమతి ఇచ్చిన తర్వాత అడ్డుకోవడం విడ్డూరమని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అధికారులను నిలదీశారు. అనుమతి కోసం జీహెచ్ఎంసీ, పోలీస్, విజిలెన్స్ విభాగం అధికారులకు వినతిపత్రం అందజేయడంతో పాటు అనుమతి పత్రాలు అందజేసినా నిరాకరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ, పబ్లిక్ గార్డెన్స్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, సుందరయ్య పార్కులో వేడుకలకు అనుమతి ఇచ్చారని, కేవలం ఇందిరాపార్కులో మొదటిసారి అభివృద్ధి విషయంలో ప్రశ్నిస్తున్నందుకు అడ్డుకున్నారన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామని వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఇందిరాపార్కు వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎం. శ్రీనివాస్ ముదిరాజ్, తాటి శ్రీనివాస్, బి. నరేందర్, సాయిరెడ్డి, కిషన్‌గౌడ్, శేరుపల్లి గణేశ్, సంగిశెట్టి శ్రీధర్ రాజు, అరుణ్ గౌడ్, చందు, రమేశ్‌గౌడ్, వాకర్స్ పాల్గొన్నారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ హెల్త్‌క్యాంపు ప్రారంభం

రాంకోఠి కచ్చిభవన్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్ హెల్త్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి

సుల్తాన్‌బజార్, మార్చి 25 : క్యాన్సర్ బారిన ఎక్కువ మంది పడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం రాంకోఠి కచ్చిభవన్‌లో కచ్చి సమాజ్ మిత్ర మండలి హెల్త్ కేర్ కమిటీ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ హెల్త్ క్యాంపును కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్, సభ్యులు రిథేశ్ జాగిర్దార్, దినేశ్ గోసార్, జస్మత్ పటేల్, నీలేష్ చెడ్డా, దీపక్, జయా జాగిర్దార్, ముఖేశ్ చౌహాన్, ప్రేమ్ సింగ్ రాథోడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనూ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహించాలని స్వచ్ఛంద సంస్థలను కోరారు. క్యాన్సర్ కార్యక్రమంలో అంకాలజిస్ట్, గైనకాలజిస్ట్, డెంటిస్ట్, జనరల్ ఫిజీషియన్, స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొని పరీక్షలు నిర్వహించారు.

అయ్యప్పస్వామి పుట్టినరోజు వేడుకలు

అంబర్‌పేట : బాగ్‌అంబర్‌పేట, గురువాయూర్ శ్రీకృష్ణ మందిర్‌లో సోమవారం అయ్యప్పస్వామి పుట్టినరోజు, మహాపడి పూజలు నిర్వహించారు. శ్రీఅయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు గురుస్వామి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ, భజనలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా, కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మావతిడీపీరెడ్డి హాజరయ్యారు. పూజల అనంతరం అన్నదానం చేశారు.

మల్లేపల్లి, టోలిచౌకిలో.. ఇఫ్తార్

టోలిచౌకిలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌లో ఎంఐఎం శాసనసభా పక్షనాయకుడు,చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ, యువనాయకులు నూరుద్దీన్ ఒవైసీ, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్‌లతో కలిసి పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 25

● హోలీ వేడుకలు

హోలీ వేడుకల్లో పాల్గొన్న శ్రీసాయిరెసిడెన్సీ మహిళలు

చిన్నారులకు రంగులు పూస్తున్న చిక్కడపల్లి సీఐ సీతయ్య – చిక్కడపల్లి

నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో యోగా క్లబ్ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి మణిలాల్ షా

గుడిమల్కాపూర్ మహేశ్‌నగర్ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ...

తాగునీటిలో మురుగు నీరు కలుషితం

20 రోజులుగా కలుషిత మంచినీరు సరఫరా
ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
ఆందోళన చెందుతున్న బస్తీవాసులు

నల్లాలో వస్తున్న నలుపు కలర్ కలుషిత మంచినీరు

అంబర్‌పేట, మార్చి 25: సమస్యతో చచ్చిపోతున్నాం బాబో.. అన్నా పట్టించుకోని పాలకులు, అధికార యంత్రాంగం దొందూ దొందేగా ఒకేతాటిపై నడుస్తున్న తీరును ప్రజలు ఎండగడుతున్నారు. తాగునీటిలో మురుగునీరు సరఫరా అవుతున్నాయని, వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులు, పాలకుల చెవులు మార్మోగేలా చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలు తమ గోడును వెళ్లబోసుకుంటున్న వ్యవహారం ఇది.

బాగ్ అంబర్‌పేట డివిజన్ పాముల బస్తీలో నల్లాల్లో కలుషిత మంచినీరు (నలుపు రంగు) సరఫరా అవుతుందని బస్తీవాసులు వాపోయారు. 20 రోజులుగా బస్తీలో నలుపు రంగు మంచినీరు వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత వాటర్ వర్క్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు కూడా పట్టించుకోవడం లేదని పలువురు కాలనీ వాసులు చెబుతున్నారు. అధికారులు ఇక్కడకు వచ్చి ఒకసారి ఈ నీటిని తాగాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేశారు. కలుషిత నీరు తాగి తమ పిల్లలు అనారోగ్యం బారినపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితిని గమనించి, మా ఫిర్యాదుతో ఐనా అధికారులు స్పందించి మురుగునీరు సమస్యను వెంటనే పరిష్కరించి మంచినీరు వచ్చేలా చూడాలని కోరారు. లేదంటే బస్తీవాసులమంతా వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

తమ బస్తీలో కలుషిత మంచినీరు సరఫరా అవుతుందని చూపిస్తున్న స్థానికులు